# అభివృద్ధియే లక్ష్యం ప్రజాసేవే ప్రాణం: సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ



తొలి సమయం కొత్తగూడ 18 ఫిబ్రవరి 2026

"అభివృద్ధియే మా లక్ష్యం ప్రజాసేవే మా ప్రాణం" అని సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తానని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె తెలిపారు.మండల కేంద్రంలోని 6వ వార్డులో గల కాలనీలో రోడ్లు దెబ్బతిన్న నేపథ్యంలో స్థానికుల అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించి రోడ్లపై మొరం పోసి చదును చేసే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యమ్మ మాట్లాడుతూ, "ప్రజలు చెప్పిన ప్రతి సమస్యకు ప్రాధాన్యం ఇస్తాం. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం. పారదర్శక పాలనతో, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యురాలు మిడతపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ, "మా వార్డులో సమస్య ఉందని తెలియజేయగానే వెంటనే స్పందించి పనులు ప్రారంభించిన సర్పంచ్ భాగ్యమ్మను ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, ఉప సర్పంచ్ కంగాల రాజశేఖర్ గార్ల సహకారం అభినందనీయం" అని తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రత, తాగునీరు, రహదారులు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా పంచాయతీ కృషి చేస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# సహజ వ్యవసాయమే భూమికి ఆరోగ్యం రైతుల ఆదాయం పెంపుకు ఇదే మార్గం




## - మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్

తొలి సమయం కొత్తగూడ 18 ఫిబ్రవరి 2026

సహజ ఎరువులు, జీవామృతం, కషాయాలు వంటి వాటిని గ్రామంలోనే తయారు చేసి వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు.గూడూరు మండలం భూపతిపేట రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సహజ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సహజ సారం దెబ్బతింటోందని తెలిపారు. . సహజ వ్యవసాయం భూమి ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా రైతుల ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని వివరించారు.మహిళా సంఘాలకు సేంద్రియ ఎరువుల తయారీలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారికి అదనపు ఆదాయ వనరులు కల్పించవచ్చని చెప్పారు. గ్రామ స్థాయిలోనే సహజ వ్యవసాయ పద్ధతులను విస్తరించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూపతిపేట గ్రామ ఏ ఈ ఓ అలేఖ్య, సర్పంచ్ భూక్యా హేమ్లు, ఉప సర్పంచ్ వెంకన్న, ఆవుల అశోక్, ముంజల యాకయ్య, భూక్యా పల్లవి, యశోద, దీపిక, అలాగే ఏ ఈ ఓ లు వినయ్, మనోజ్, సుస్మిత, గ్రామ రైతులు మరియు ఎస్ హెచ్ జీ గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

# నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

## ఆత్మశుద్ధిదానంసహనం సందేశంతో శాంతియుత వేడుకలకు పిలుపుమస్జిద్ ఏ అర్ఫాత్ అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్

తొలి సమయం కొత్తగూడ 18 ఫిబ్రవరి 2026



రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సహనం, దానం, సేవా భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా మనసు, శరీరం పవిత్ర మవుతాయని, పేదలకు సహాయం చేయడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని మస్జిద్ ఏ అర్ఫాత్ కొత్తగూడ మండల అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ (అజ్జు) అన్నారు. కొత్తగూడ మండలంతో పాటు దేశ వ్యాప్తంగా పవిత్ర రంజాన్ మాసం నేటి నుండి ఆరంభమైంది. ముస్లిం సోదరులు భక్తి, శ్రద్ధలతో నెలంతా ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. మసీదులు విద్యుత్ దీపాలంకరణలతో, ప్రత్యేక సజ్జీకరణలతో శోభాయమానంగా కనిపిస్తున్నాయి.ప్రతి ఒక్కరూ ఇతరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుత వాతావరణంలో ప్రార్థనలు, కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రంజాన్ పవిత్రతను కాపాడుతూ పరస్పర సౌభ్రాతృత్వంతో ఈ మాసాన్ని జరుపుకోవాలని సూచించారు.ఈ పవిత్ర మాసం ప్రతి ఇంటా ఆనందం, శాంతి, ఐక్యత నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మౌలానా ముదస్సిర్, ఎండి యాకుబ్, సద్దాం, యూసుఫ్, దస్తగిరి, అంజత్, సలీం, అహ్మద్, ఖైరుల్లా, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మరియు వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్‌లకు మరియు వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం



తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 18

పెబ్బేరు మరియు వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన పెబ్బేరు చైర్మన్.అక్కి శ్రీనివాస్ గౌడ్. మరియు వనపర్తి చైర్మన్. మాధవి రమేష్. మరియు వనపర్త వైస్ చైర్మన్.మధు సుధన్ గౌడ్. శాలువా తో సన్మానించి,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచెర్ల శ్రీహరి, మరియు వర్డ్ సభ్యులు నవీద్, శేఖర్,భాస్కర్,మరియు గ్రామ అధ్యక్షుడు గోవిందు, రామ చంద్రయ్య, విష్ణు, రమేష్, బొక్కలయ, మహేష్,అంజి,టైలర్ అంజి, అబ్దుల్ సమీర్,వెంకటేష్ నాయక్ డైరెక్టర్, చంద్రశకర్, సంపత్, నగరాల శేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ విజయంతో సిపిఐ చారిత్రాత్మక ఘనత




## జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్‌కు ఘన సన్మానం

## శేషగిరి భవన్‌లో శాలువాలు, పూలమాలతో సత్కారం

## ప్రజా ఆశయాల విజయమే ఈ ఫలితం

## కోరిమి రాజ్ కుమార్

తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 18:

కొత్తగూడెం కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ 23 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్‌ను, కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పర్యవేక్షణ, సూచనలతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిరంతర కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషాను ఘనంగా సన్మానించారు. సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇద్దరికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక, ప్రజా వర్గాల విశ్వాసానికి ఇది నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధికి మేయర్, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ విజయం ప్రజా పోరాటాలకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వి రమణ మూర్తి, బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాలుడిని మానవత్వంతో ఆదుకోవాలి

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల



తొలిసమయం, పాల్వంచ, ఫిబ్రవరి 18:

పాత పాల్వంచ గ్రామస్థుల ద్వారా బాలుడి కుటుంబానికి 1 లక్షా 53 వేల రూపాయల ఆర్థిక సాయం కొట్టాల చేతుల మీదుగా అందజేశారు.అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పాత పాల్వంచకు చెందిన బాలుడు బద్రిని మానవత్వంతో ఆదుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 46వ డివిజన్ పాత పాల్వంచకు చెందిన సీతారామరాజు, ప్రమీల దంపతుల కుమారుడు బద్రి ఇటీవల అనారోగ్యంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య చికిత్స నిమిత్తం వెళ్ళగా ఇంజక్షన్ వికటించి తీవ్ర అనారోగ్యం పాలవగా, విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యానికి లక్షలాది రూపాయలు అవసరమవుతుండగా పాత పాల్వంచలోని కొంత మంది దాతలు మానవత్వంతో రు.1 లక్షా 53 వేల సేకరించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో బుధవారం ఈ పైకాన్ని కొత్వాల తోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు బాలుడి తండ్రి సీతారామరాజుకు అందజేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బాలుడి చికిత్సకు లక్షల రూపాయలు అవసరం వుందని, దాతలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శిరీష, గౌరీ, నాగమణి, ఆదిలక్ష్మి, వినయ్, వసుమల్ల సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.